Registered No. HSE/49 [Price: Rs. 1.20 Paise]

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 13 ] HYDERABAD, MONDAY, DECEMBER 22 , 2014.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd December, 2014.

### L. A. BILL NO. 13 OF 2014.

**A BILL FURTHER TO AMEND THE ANDHRAPRADESH (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS ACT, 1966.**

WHERE AS IT HAS BEEN FELT NECESSARY TO PROTECT THE INTERESTS OF THE GROWERS AND TO IMPROVE THE FUNCTIONING OF THE AGRICULTURAL MARKET COMMITTEES BY RECONSTITUTING THE SAID AGRICULTURAL MARKET COMMITTEES BY AMENDING THE ANDHRA PRADESH (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS ACT, 1966.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-fifth year of the Republic of India as follows :-

Short title and Commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh (Agricultural Produce and Live stock) Markets (Second Amendment) Act, 2014.

(2) Section 8 shall come into force at once and the remaining provisions shall be deemed to have come into force with effect from 1st January, 2012.

Amendment of Section 5 Act 16 of 1966

2. In the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966 (herein after referred to as the principal Act), in section 5,

(1) In sub-section (1),

(a) in clause (i), for the words "to be appointed by the Government", the words "to be nominated by the Government" shall be substituted ;

(b) in clauses (ii) and (iii), for the words "to be appointed by the Government", the words "to be nominated by the Government" shall be substituted ;

(2) in sub-section (2), for the words "äppointed from among its members", occurring at two places, the words "nominated from among its members" shall be substituted ;

(3) for sub-section (3) along with the first proviso thereunder, the following shall be substituted namely :-

"(3) save as otherwise provided in this Act, the term of office of the members nominated under sub-section (1) shall be one year from the date of nomination :

Provided that the members of the Committee shall hold the office during the pleasure of the Government :

Provided further that a member nominated under clause (ii) of sub-section (1) shall cease to hold office, if he ceases to be a trader".

(4) in sub-section (6), for the words "for appointment", the words "for nomination"shall be substituted :

(5) in sub-section (9), for the words "the member appointed", the words "the members nominated"shall be substituted ;

(6) in sub-section (10), for the words "the person appointed", the words "the person nominated" shall be substituted;

Amendment of Section 5-A

3. In the principal Act, in section 5-A,

(1) in sub-section (1), for the expression "äs nominated and appointed by the Government, "the expression, "äs nominated by the Government,-" shall be substituted;

(2) in sub-section (2), for the words "äppointed from among its members", occurring at two places, the words "nominated from among its members" shall be substituted ;

(3) in sub-section (3) and in the first proviso thereunder for the word "äppointed", the word "nominated"shall be substituted;

Amendment of Section 6

4. in the principal Act, in section 6, in sub-section (3),-

(a) in clause (a), for the words "may appoint a person or persons", the words "may nominate a person or persons"shall be substituted;

(b) in clauses (b) and (c), for the words "person or persons so appointed, the words "person or persons so nominated" shall be substituted.

(c) In clause (d),-

(i) for the expression "ät the expiration of the period of appointment of person or persons so appointed", the expression ät the expiration of the period of nomination of person or persons so nominated", shall be substituted;

(ii) for the words "the person or persons so appointed" the words "person or persons so nominated" shall be substituted.

Amendment of Section 11

5. In the principal Act, in section 11,-

in sub-section (1), for the words "by the person or persons appointed", the words "by the person or persons nominated" shall be substituted;

Amendment of Section 22

6. In the principal Act, in section 22, in sub-section(3),-

in clause (a), for the words "appoint a suitable person or persons", the words "nominate a suitable person or persons" shall be substituted;

Amendment of Section 33

7. In the principal Act,in section 33, in sub-section (2),-

in clauses (i) and (ii), for the words "the appointment", the words "the nomination" shall be substituted;

Omission of Section 38

8. in the principal Act, section 38 along with the marginal heading shall be omitted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The provisions of section 5 of the Andhra Pradesh (Agricultural Produce & Livestock) Markets Act, 1966 providing for the composition of the Market Committee have been amended through the Andhra Pradesh (Agricultural Produce & Livestock) Markets (Amendment) Ordinance, 2014 (APO No. 2 of 2014) on 31st July, 2014.

The amendments made through the Ordinance relate to :-

(1) increasing the total number of members from eigthteen to nineteen under sub-section (1) of section 5;

(2) increasing the total number of growers from eleven to twelve in clause (i) of sub-section (1) of section 5; and

(3) addition of new section 38 providing for the cessation of the offices held by the existing Members, Vice-Chairmen and Chairmen as on the date of commencement of the said Ordinance and empowering the Government to appoint a Person or Persons to exercise the powers and functions of the Committees until constitution of Market Committees in accordance with the provisions of section 5 as amended by the Ordinance.

Later, the said Ordinance 2 of 2014 has been replaced by the Andhra Pradesh (Agricultural Produce & Livestock) Markets (Amendment) Act, 2014. (Act 6 of 2014) but with a change by reducing the term of the members from three years to two years for giving wider representation of the members of the Agricultural Market Committees.

Now, the Government have decided to reduced the term of the Members from two years to one year, to give wider representation and to protect the interests of the Growers and to improve the functioning of Agricultural Market Committees. It is also decided to omit section 38 which intends for the cessation of the Members, Vice-Chairmen and Chairmen. Further, it is decided to change the mode of appointment to that of the mode of nomination and also that the Members shall hold office during the pleasure

of the Government. These amendments shall be deemed to have come into force with effect from 1st January, 2012 except section 8 of the Bill regarding omitting section 38, which shall come into force with immediate effect.

Therefore, it has become necessary to amend the Act suitably.

**PRATHIPATI PULLA RAO,**
Minister for Agriculture, Agri-Processing,
Marketing, Warehousing, Animal Husbandary,
Dairy Development, Fisheries, Horticulture
and Sericulture.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh (Agricultural Produce & Livestock) Markets (Second Amendment) Bill, 2014, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**PRATHIPATI PULLA RAO,**

Minister for Agriculture, Agri-Processing,
Marketing, Warehousing, Animal Husbandary,
Dairy Development, Fisheries, Horticulture
and Sericulture.

**K. SATYANARAYANA RAO,**

Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014 డిశంబరు 22వ తేదీన ప్రవేశపెట్టబడినది

## 2014లోని 13వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966ను ఇంకనూ సవరించుటకైన బిల్లు

ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966ను సవరించడం ద్వారా సదరు వ్యవసాయ మార్కెటు కమిటీలను తిరిగి ఏర్పాటు చేయడం ద్వారా పెంపకపుదారుల ప్రయోజనాలను పరిరక్షించవలసిన మరియు వ్యవసాయ మార్కెటు కమిటీల పనితీరును మెరుగుపరచవలసిన అవసరమున్నదని భావించినందువలననూ ;

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది. :-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (రెండవ సవరణ) చట్టము, 2014 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) 8వ పరిచ్ఛేదము వెంటనే అమలులోనికి వచ్చును మరియు మిగిలిన నిబంధనలు, 2012 జనవరి ఒకటవ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 యొక్క 5వ పరిచ్ఛేదములో ,- 5వ పరిచ్ఛేదము నకు సవరణ. 1966లోని 16వ చట్టము.

(1) ఉప-పరిచ్ఛేదము (1) లో,-

(ఎ) ఖండము (i) లో "ప్రభుత్వముచే నియమించబడవలెను" అను పదములకు బదులుగా "ప్రభుత్వముచే నామ నిర్దేశం చేయబడవలెను." అను పదములను ఉంచవలెను;

(బి) ఖండములు (ii) మరియు (iii) లలో, "ప్రభుత్వముచే నియమించబడవలెను" అను పదములకు బదులుగా "ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడవలెను" అను పదములను ఉంచవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (2)లో, "దాని యొక్క సభ్యులలో నుండి నియమించబడిన "అను పదములు వచ్చిన రెండు చోట్ల వాటికి బదులుగా, "దానియొక్క సభ్యులలో నుండి నామనిర్దేశము చేయబడిన" అను పదములను ఉంచవలెను.

(3) అందుగల మొదటి వినాయింపుతోపాటు ఉప-పరిచ్ఛేదము (3)కు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా :-

"(3) ఈ చట్టములో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నామనిర్దేశము చేయబడిన సభ్యుల పదవీ కాలావధి వారు నామనిర్దేశము చేయబడిన తేదీ నుండి ఒక సంవత్సరము అయి వుండవలెను.

అయితే, కమిటీ సభ్యులు ప్రభుత్వ అనుగ్రహం ఉన్నంత కాలం పదవిలో ఉందురు.

అంతేకాకుండా ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (ii) క్రింద నామనిర్దేశము చేయబడిన సభ్యుడు వ్యాపారస్థుడిగా వుండుటను విరమించినచో పదవిని కోల్పోవును".

4. ఉప-పరిచ్ఛేదము (6)లో "నియామకము కొరకు" అను పదములకు బదులుగా, "నామనిర్దేశము కొరకు" అను పదములను ఉంచవలెను,

5. ఉప-పరిచ్ఛేదము (9)లో "నియమించబడిన సభ్యులు" అను పదములకు బదులుగా, "నామనిర్దేశము చేయబడిన సభ్యుడు" అను పదములను ఉంచవలెను;

6. ఉప-పరిచ్ఛేదము (10)లో "నియమించబడిన వ్యక్తి" అను పదములకు బదులుగా, "నామనిర్దేశము చేయబడిన వ్యక్తి" అను పదములను ఉంచవలెను;

3. ప్రధాన చట్టములోని 5-ఏ పరిచ్ఛేదములో,- 5-ఏ పరిచ్ఛేదము నకు సవరణ.

(1) ఉప-పరిచ్ఛేదము (1)లో "ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడినట్లు మరియు నియమించబడినట్లు" అను పదబంధమునకు బదులుగా, "ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడినట్లు" అను పదబంధమును ఉంచవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (2)లో, "దాని యొక్క సభ్యులలో నుండి నియమించబడిన" అను పదములు వచ్చిన రెండు చోట్ల వాటికి బదులుగా "దానియొక్క సభ్యులలో నుండి నామ నిర్దేశము చేయబడిన" అను పదములను ఉంచవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (3)లో మరియు దాని క్రింది మొదటి వినాయింపులో, "నియమించబడిన" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను.

6వ పరిచ్ఛేదము నకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లో, -

(ఎ) ఖండము (ఎ)లో, "ఒక వ్యక్తిని లేదా వ్యక్తులను నియమించ వచ్చును" అను పదములకు బదులుగా, "ఒక వ్యక్తిని లేదా వ్యక్తులను నామనిర్దేశము చేయవచ్చును" అను పదములను ఉంచవలెను.

(బి) ఖండములు (బి) మరియు (సి)లలో, "అట్లు నియమించ బడిన వ్యక్తి లేదా వ్యక్తులు" అను పదములకు బదులుగా, "అట్లు నామనిర్దేశము చేయబడిన వ్యక్తి లేదా వ్యక్తులు" అను పదములను ఉంచవలెను.

(సి) ఖండము (డి)లో, -

(i) "అట్లు నియమించబడిన వ్యక్తి లేదా వ్యక్తుల యొక్క నియామకపు కాలావధి ముగిసిన మీదట" అను పదబంధమునకు బదులుగా, "అట్లు నామనిర్దేశము చేయబడిన వ్యక్తి లేదా వ్యక్తులు యొక్క నామనిర్దేశము కాలావధి ముగిసిన మీదట" అను పదబంధమును ఉంచవలెను.

(ii) "అట్లు నియమించబడిన వ్యక్తి లేదా వ్యక్తులు" అను పదములకు బదులుగా, "అట్లు నామనిర్దేశము చేయబడిన వ్యక్తి లేదా వ్యక్తులు" అను పదములను ఉంచవలెను.

11వ పరిచ్ఛేదము నకు సవరణ.

5. ప్రధాన చట్టములోని 11వ పరిచ్ఛేదములో, -

ఉప-పరిచ్ఛేదము (1)లో, "నియమించబడిన వ్యక్తి లేదా వ్యక్తులచే" అను పదములకు బదులుగా, "నామనిర్దేశము చేయబడిన వ్యక్తి లేదా వ్యక్తులచే" అను పదములను ఉంచవలెను;

6. ప్రధాన చట్టములోని 22వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (3) లోని,- 22వ పరిచ్ఛేదము నకు సవరణ.

ఖండము (ఎ)లో, "తగిన వ్యక్తి లేదా వ్యక్తులను నియామకము చేయు" అను పదములకు బదులుగా, "తగిన వ్యక్తి లేదా వ్యక్తులను నామనిర్దేశము చేయు" అను పదములను ఉంచవలెను;

7. ప్రధాన చట్టములోని 33వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (2) లోని,- 33వ పరిచ్ఛేదము నకు సవరణ.

ఖండములు (i) మరియు (ii)లలో, " నియామకము" అను పదములకు బదులుగా, " నామనిర్దేశము" అను పదములను ఉంచవలెను.

8. మార్జినలు శీర్షికతోపాటు ప్రధాన చట్టములోని, 38వ పరిచ్ఛేదమును తొలగించవలెను. 38వ పరిచ్ఛేదమును తొలగించుట

## ఉద్దేశాలు - కారణాలు

మార్కెటు కమిటీలోని సంరచనకు నిబంధిస్తున్న ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 యొక్క 5వ పరిచ్ఛేదపు నిబంధనలను 2014, జూలై 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) అధ్యాదేశము, 2014 (2014లోని 2వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) ద్వారా సవరించడమైనది.

అధ్యాదేశము ద్వారా చేసిన సవరణలు ఈ క్రింది వాటికి సంబంధించినవి,-

1. 5వ పరిచ్ఛేదము లోని ఉప-పరిచ్ఛేదము (1) క్రింద మొత్తం సభ్యుల సంఖ్యను పద్దెనిమిది నుండి పందొమ్మిదికి పెంచుట;

2. 5వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (i)లో ఉత్పత్తిదారుల మొత్తం సభ్యుల సంఖ్యను పదకొండు నుండి పన్నెండుకు పెంచుట; మరియు

3. కొత్తగా 38వ పరిచ్ఛేదపు చేర్పు, సదరు అధ్యాదేశము ప్రారంభమైన తేదీ నుండి ప్రస్తుతమున్న సభ్యులు, వైస్-ఛైర్మను మరియు ఛైర్మను కలిగియున్న పదవులను విరమింపజేయుటకు మరియు అధ్యాదేశము ద్వారా సవరించబడినట్లుగా 5వ పరిచ్ఛేదపు నిబంధన ననుసరించి మార్కెటు కమిటీలు ఏర్పాటు చేయబడునంత వరకు కమిటీల యొక్క అధికారములు మరియు కృత్యములను వినియోగించుకొను వ్యక్తి లేదా వ్యక్తులను నియమించుటకై ప్రభుత్వమునకు అధికారము నిచ్చుటకు వీలుకల్పిస్తుంది.

తర్వాత, 2014లోని సదరు 2వ అధ్యాదేశము స్థానే ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) చట్టము, 2014 (2014లోని 6వ చట్టము)ను తీసుకురావడమైనది. అయితే వ్యవసాయ మార్కెటు కమిటీల సభ్యులకు విస్తృతమైన ప్రాతినిధ్యం కల్పించుట కొరకు సభ్యుల కాలావధిని మూడు సంవత్సరముల నుండి రెండు సంవత్సరములకు తగ్గిస్తూ మార్పుతో చట్టమును తీసుకురావడమయింది.

ఇపుడు ప్రభుత్వం, ఉత్పత్తిదారులకు విస్తృతమైన ప్రాతినిధ్యం కల్పించడానికి మరియు వారి హితములను కాపాడడానికి మరియు వ్యవసాయ మార్కెటు కమిటీల పనితీరును మెరుగుపరచడానికి సభ్యుల కాలావధిని రెండు సంవత్సరముల నుండి ఒక సంవత్సరమునకు తగ్గించాలని నిర్ణయించింది. అంతేకాకుండా, సభ్యులు, వైస్-ఛైర్మన్లను మరియు ఛైర్మన్లను పదవుల నుండి విరమింపచేయుటకు ఉద్దేశిస్తున్న 38వ పరిచ్ఛేదమును వదలి వేయాలని నిర్ణయించడమయింది. తదుపరి నియామకపు పద్ధతిని నామనిర్దేశపు పద్ధతిగా మార్పు చేయుటకు నిర్ణయించడమైనది. మరియు అంతేకాకుండా, ప్రభుత్వ అనుగ్రహం ఉన్నంత కాలం సభ్యులు పదవిలో ఉందురు. వదలివేసిన 38వ పరిచ్ఛేదమునకు సంబంధించి బిల్లు యొక్క 8వ పరిచ్ఛేదము మినహా, ఈ సవరణలు 2012, జనవరి ఒకటవ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను, ఇది వెంటనే అమలులోనికి వచ్చును.

అందువల్ల, ఈ చట్టమును తగిన విధముగా సవరించవలసిన అవసరం ఏర్పడింది.

ప్రత్తిపాటి పుల్లారావు,

వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగు, మార్కెటింగు,
గిడ్డంగులు, పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి,
మత్స్య పరిశ్రమ, ఉద్యానవనం, పట్టుపరిశ్రమల శాఖ మంత్రి.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (రెండవ సవరణ) బిల్లు, 2014ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ప్రత్తిపాటి పుల్లారావు,
వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగు, మార్కెటింగు,
గిడ్డంగులు, పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి,
మత్స్య పరిశ్రమ, ఉద్యానవనం, పట్టుపరిశ్రమల శాఖ మంత్రి.

కె. సత్యనారాయణ రావు,
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
HYDERABAD.